
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5

జోగులాంబ
గద్వాల
జిల్లా వార్తలు
శనివారం 6 జనవరి 2024
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 31.0 కనిష్ఠం : 18.0

సారు.. జర చూడరూ

అలంపూర్ వంద పడకల ఆస్పత్రికి గ్రహణం

- కల్పించని మౌలిక వసతులు
- నియామకం కాని డాక్టర్లు, ఇతర సిబ్బంది
- ఎన్నికల ముందే ఆస్పత్రి ప్రారంభించినా సేవలు కరువు
- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పట్టించుకోవాలని విన్నపాలు


అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన వంద పడకల ఆస్పత్రి

గద్వాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): అలంపూర్ వంద పడకల ఆస్పత్రికి నిర్లక్ష్యపు గ్రహణం పట్టుకుంది. అందరికీ అందుబాటులో ఉంటుందని అలంపూర్‌కు బదులు అలంపూర్ చౌరస్తాలో ఈ ఆస్పత్రి నిర్మించారు. పేరుకు భవనాన్ని ప్రారంభించారు తప్ప.. ఇప్పటివరకు సేవలను మాత్రం మొదలుపెట్టలేదు. కుంటి సాకులు చెప్పడం అధికారుల వంతుగా మారగా.. పట్టింపులేనితనం ప్రజాప్రతినిధులకు అలవాటుగా మారిందని చెప్పొచ్చు. ఇప్పటికే ఈ ఆస్పత్రిలో సేవలను ప్రారంభించాలని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడికి విన్నవిస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవలి సమీక్షలో దీనిపై ప్రస్తావించినప్పటికీ.. అది ముగిసి నెలరోజులు దాటినా ఇప్పటివరకు ఆచరణ యోగ్యమైన కార్యాచరణను ప్రారంభించలేదనే విమర్శలు వస్తున్నాయి. గత ప్రభుత్వం ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, ప్రతీ నియోజకవర్గానికి వంద పడకల ఆస్పత్రి ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణాలకు శంకుస్థాపన చేసింది. రెండో విడత ప్రభుత్వంలో పలు నియోజకవర్గాల్లో శంకుస్థాపన చేసి, నిర్మించిన మెజారిటీ ఆస్పత్రుల్లో సేవలు అందుబాటులోకి వచ్చినప్పటికీ.. బీఆర్ఎస్ మొదటి విడత ప్రభుత్వంలోనే మంజూరైన అలంపూర్ ప్రభుత్వాస్పత్రిలో మాత్రం సేవలు నేటికీ అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. స్థానికంగా మెరుగైన వైద్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు ప్రైవేటు మెడికల్ హబ్‌గా ఉండటంతో ప్రజలు అక్కడకి వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారు. అక్కడి మెడికల్ మాఫియా దెబ్బతింటుందనే ఉద్దేశంతో కూడా అలంపూర్ ఆస్పత్రిలో సేవలను అందుబాటులోకి తేవడం లేదనే విమర్శలున్నాయి. ప్రస్తుతం భవన నిర్మాణం పూర్తికాగా.. ఫర్నిచర్ కూడా పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. కేవలం డాక్టర్ల కేటాయింపు, పారా మెడికల్, ఇతరత్రా సిబ్బంది నియామకాలు, నీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. గత ఎన్నికల్లో గెలవడానికి రూ.కోట్లు కుమ్మరించిన నాయకులు పేద ప్రజలకు ఉపయోగపడే ఈ ఆస్పత్రిని అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

2018లోనే మంజూరు..

అలంపూర్ నియోజకవర్గం పూర్తిగా జాతీయ రహదారికి అనుసంధానంగా ఉంది. దాంతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలంపూర్ పట్టణంలో ఉన్న 30 పడకల ఆస్పత్రి నియోజకవర్గంలోని ఒక్క ఉండవల్లి మినహా మిగతా మండలాలకు దూరంగా ఉండటంతో వైద్యం కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం పొందాల్సి వస్తే.. కర్నూలుకు వెళ్లాల్సి వస్తోంది. 2016లో కృష్ణా పుష్కరాలకు అలంపూర్ వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అలంపూర్‌లో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అప్పటి డాక్టర్ సంపత్‌కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఈ ఆస్పత్రి ఏర్పాటుకు జీవో వెలువడింది. తర్వాత ఎమ్మెల్యేగా డాక్టర్ వీఎం అబ్రహాం గెలుపొందారు. 30 పడకల ఆస్పత్రి ఉన్నచోటే వంద పడకల ఆస్పత్రి నిర్మిస్తే ఎప్పటిలాగే మిగతా మండలాల ప్రజలకు ఇబ్బంది అవుతుందని భావించిన అబ్రహాం దాన్ని అలంపూర్ చౌరస్తాకు మార్చారు. దాంతో అలంపూర్‌లో పెద్ద ఎత్తున నిరసనలు జరగడంతో నిర్మాణానికి చాలా రోజులు ఆలస్యమైంది. ఎట్టకేలకు 2021 సెప్టెంబరులో రూ.21 కోట్ల నిధులు మంజూరు చేసి.. అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. సరిగ్గా రెండేళ్ల తర్వాత మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్రహాం ఆస్పత్రిని ప్రారంభించారు. సాధారణంగా ఆస్పత్రి ప్రారంభం అంటే అందులో సేవలు ప్రారంభం కావాలి. కానీ ఆస్పత్రిని ప్రారంభించి.. సేవలను అందించకుండా అధికారులు కూడా కాలయాపన చేస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఇక్కడ బీఆర్ఎస్ నుంచి విజయుడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ ఆస్పత్రిని పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే.. క్యాంపు ఆఫీసులోకి ఇప్పటివరకు రాకపోవడం గమనార్హం. అలంపూర్ నియోజకవర్గంలో మొత్తం ఎనిమిది మండలాలు ఉన్నాయి. ఇక్కడి ప్రజలంతా వైద్యం కోసం కర్నూలుకు వెళ్లడం తప్ప వేరే మార్గం లేదు. ఈ నేపథ్యంలో త్వరితగతిన సేవలు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది.

ఇవే అడ్డంకులు..

జోగుళాంబ గద్వాల జిల్లాలో జాతీయ రహదారి మొత్తం అలంపూర్ నియోజకవర్గ పరిధిలోనే ఉన్నది. దాదాపు 50 కిలోమీటర్లపైన రహదారి ఉండగా, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జాతీయ రహదారిపై ఎక్కడా పెద్ద ఆస్పత్రులు లేవు. మిగతా జిల్లా కేంద్రాలు జాతీయ రహదారికి చాలా దూరంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో అలంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణంతో ట్రామాకేర్‌గా గుర్తించే అవకాశాలు కూడా ఉన్నాయి. అయితే దీనికి ప్రజాప్రతినిధుల ప్రయత్నాలు ఉండాలి. కానీ ఇప్పటివరకు సేవలనే అందుబాటులోకి తేలేకపోతున్న పరిస్థితి ఉంది. ఈ ఆస్పత్రిలో ప్రధానంగా క్యాజువాలిటీ, ఓపీ, ఎంసీహెచ్(మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సేవలు అందాల్సి ఉంది. ఎక్కువగా ఎంసీహెచ్ సేవలు అందాల్సి ఉండగా, లేబర్ వార్డు, ఆపరేషన్ థియేటర్, యాంటీనేటల్ వార్డు, పోస్ట్ నేటల్ వార్డులు ఉంటాయి. వీటితోపాటు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ వార్డులు కూడా ఉన్నాయి. ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పించారు. ఆక్సిజన్ ప్లాంటు లేకపోయినప్పటికీ.. 60 బెడ్లకు ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ చేసే పైపులు ఉన్నాయి. డాక్టర్లు సుమారు 25 మంది, 40 మంది స్టాఫ్ నర్సులు, 40 మంది ఇతరత్రా సిబ్బంది అవసరం ఉండగా.. అలంపూర్‌లో ఉన్న 30 పడకల ఆస్పత్రిలో గల 12 మంది డాక్టర్లు, 20 మంది స్టాఫ్ నర్సులు, 12 మంది సానిటేషన్ సిబ్బందినే ఈ ఆస్పత్రికి వాడుకోవాలని చెప్పడం గమనార్హం. ఇక్కడ ఆ సిబ్బందిని వాడుకుంటే.. వారు ఇక్కడ సరిపోక పోగా... అక్కడా సేవలు అందించలేని పరిస్థితి ఉంటుంది. ఇప్పటివరకు కొత్త నియామకాలు చేపట్టలేదు. అలాగే విద్యుత్ కనెక్షన్ సమస్య, పాత పెండింగ్ బకాయి, జనరేటర్, కాంపౌండ్‌వాల్ అసంపూర్తిగా ఉండటం, ఆస్పత్రికి వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడం వంటి చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి. వీటిని పరిష్కరించడానికే నెలలు సమయం పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

వెంటనే వినియోగంలోకి తేవాలి



ఉమ్మడి రాష్ట్రంలో చిన్న జబ్బు చేసినా కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చూపించుకునేవాళ్లం. రాష్ట్ర ఆవిర్భావ అనంతరం నడిగడ్డ ప్రాంతవాసులమైన మేము కర్నూలుకు వెళ్తే సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. దీనిని దృష్టిలో ఉంచుకుని గత ఎమ్మెల్యేలు ఇక్కడి ప్రజలకు సరైన వైద్యం అందాలన్న ఉద్దేశంతో అలంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రి నిర్మించారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని ఆస్పత్రికి ఆవసరమైన పరికరాలను, డాక్టర్లను, సిబ్బందిని కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలి.

- అనంతేశ్వరరెడ్డి చెన్నిపాడు, మనవపాడు

జబ్బు చేస్తే కర్నూలు వెళ్తున్నాం



కాస్త జబ్బు చేసినా కర్నూలుకు వెళ్లాల్సి వస్తోంది. ఇక గర్భిణులు చాలామంది కాన్పులకు కర్నూలులోని ప్రైవేటు దవాఖానాలకు వెళ్తున్నారు. అక్కడ రూ.వేలకు వేలు డబ్బులు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. అత్యాధునిక స్థాయిలో వైద్యశాల నిర్మించామని చెప్పారు. కానీ నేటికి ఇక్కడ వైద్యం అందించడం లేదు. కాళ్లనొప్పులతో ఆటోలలో కర్నూలుకు వెళ్లి రావాలంటే పానం మీదికి వస్తుంది. ఇక్కడే వైద్యం అందితే చార్జీలు, వైద్య ఖర్చులు మిగులుతాయి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి.

- దొడ్ల సుంకులమ్మ, లింగనవాయి, అలంపూర్

వైద్యవిధాన పరిషత్‌కు నివేదించాం



అలంపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వంద పడకల ఆస్పత్రిలో పెండింగ్ పనులు, కావాల్సిన సౌకర్యాలు, డాక్టర్ల నియామకం తదితర అంశాలపై వైద్య విధాన పరిషత్‌కు బుధవారం నివేదిక పంపించాం. వాస్తవానికి అక్కడ విద్యుత్ సమస్య ఉంది. కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లు చెల్లించాల్సి ఉంది. అలాగే విద్యుత్ సరఫరా నిలిచిపోతే సేవలు కొనసాగించడానికి జనరేటర్ సదుపాయం లేదు. రోడ్డు నుంచి ఆస్పత్రికి వచ్చేందుకు కేవలం మట్టి రోడ్డే ఉంది. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పందులు, కుక్కలు లోపలికి వస్తున్నాయి.

- డాక్టర్ కిషోర్‌కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్

రోడ్డు ప్రమాదంతో అట్టుడికిన బాలానగర్


ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న కలెక్టర్

జడ్చర్ల/బాలానగర్, జనవరి 5: మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రమాదంతో మండలం అట్టుడికింది. ఆటో, బైక్‌లను డీసీఎం ఢీకొన్న ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మరొకరు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. శుక్రవారం బాలానగర్ సంత జరుగుతుంది. జాతీయ రహదారి కావడం, వారాంతపు సంత ఉండటంతో పోలీసు పహారా నిర్వహించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరించడం ఈ దుర్ఘటనకు దారితీసిందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఘటన జరిగిన తీరుపై పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా, అది కాస్త పోలీసులపై దాడికి దారితీసింది. పోలీసులు సైతం తమను తాము కాపాడుకోడానికి పరుగులు తీశారు. పోలీసు బలగాలు చేరుకుని, ఆందోళనకారులను చెదురగొట్టే వరకు 10 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. జాతీయ రహదారి వెంట ఉన్న పలు గ్రామాల ముఖ్యకూడళ్ల వద్ద ఫ్లైఓవర్‌లను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ రవినాయక్ వైద్యులను ఆదేశించారు. వారిని బాలానగర్ నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తెచ్చారు. కలెక్టర్ వచ్చి పరామర్శించారు. ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ఇద్దరు చనిపోయారు. మరో ఇద్దరిని ఆసుపత్రిలో చేర్పించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు.

పురపీఠం కదులుతోంది

- పాలమూరు బీఆర్ఎస్‌లో అసమ్మతి గళం..
- కాంగ్రెస్ భేటీకి 18 మంది హాజరు

మహబూబ్‌నగర్, జనవరి 5: పాలమూరు పుర పీఠం కదులుతోంది. ఆ పీఠాన్ని దక్కించుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుండగా, ప్రస్తుతం ఉన్న చైర్మన్‌ను మార్చి బీఆర్ఎస్‌లోనే మరొకరికి అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ వ్యూహం రచిస్తోంది. పురపాలిక పాలక మండలి గడువు జనవరి 26తో నాలుగేళ్లు పూర్తవుతుంది. ఆ తరువాతే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉండగా, ఇప్పటి నుంచే అవిశ్వాస రాజకీయం ఊపందుకుంది. అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలను మొదలుపెట్టింది. ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరిన యువ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్ చైర్మన్ కావాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ కౌన్సిలర్లలో చాలామంది ఆయనకు సన్నిహితులు కావడం, వారి ఆఫర్‌కు ఓకే చెప్పడంతో ఆయన్ను చైర్మన్ చేయాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే గురువారం కాంగ్రెస్ ముఖ్య నాయకుల రహస్య సమావేశానికి బీఆర్ఎస్‌కు చెందిన 15 నుంచి 18 మంది కౌన్సిలర్లు విడతల వారీగా హాజరైనట్లు తెలుస్తోంది. వీరిలో చాలామంది పార్టీలో చేరడానికి సుముఖత వ్యక్తం చేయగా, నలుగురు మాత్రం పార్టీ మారకుండా చైర్మన్‌కు మద్దతు ఇస్తామని భరోసా ఇచ్చినట్లు సమాచారం. అందరికీ కొంత టోకెన్ అమౌంట్ ఇచ్చిన నాయకులు, ఎన్నికల నాటికి నిర్ణయించిన మొత్తం ఇస్తామని, ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత మరికొంత ఇస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ భేటీకి హాజరు కాని మరికొందరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారు. వీరితోపాటు బీజేపీ, ఎంఐఎం సభ్యులు కూడా మద్దతు ఇస్తే పీఠం దక్కించుకోవడం కష్టమేమీ కాదని అధికార పార్టీ ధీమాతో ఉంది. ఇక వైస్ చైర్మన్ పదవి మాత్రం మొదటిసారి కౌన్సిల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా నాయకురాలికి, లేదంటే మైనారిటీకి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

తెరపైకి మరో బీఆర్ఎస్ నాయకుడు: అవిశ్వాస తీర్మానం ప్రచారంతో బీఆర్ఎస్‌లో ఇప్పటికే రెండు సమావేశాలు జరిగాయి. విలీన గ్రామాలకు చెందిన కౌన్సిలర్ మూస నరేందర్ తనకు అవకాశం ఇవ్వాలని, ఖర్చులు భరిస్తానని పది రోజుల క్రితం కొంతమంది బీఆర్ఎస్ కౌన్సిలర్‌కు విందు ఏర్పాటు చేశారు. ఈ విషయం పార్టీ ముఖ్య నాయకుడికి తెలియడంతో సరిగ్గా వారం క్రితం కౌన్సిలర్‌లతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న చైర్మన్‌పై ఆ భేటీలోనే కొందరు అసంతృప్తి వ్యక్తం చేయగా, కొత్త పేరు తెరపైకి వచ్చింది. సీనియర్ నాయకుడు కోరమోని వెంకటయ్య భార్య వనజను చైర్మన్ చేయాలని నిర్ణయించిన పార్టీ వారం రోజులు గడువు ఇచ్చారు. ఆమె ముందుకు రాకపోతే మూస నరేందర్ పేరును పరిశీలిద్దామని నిర్ణయించారు. వారం గడువు పూర్తికాక ముందే కాంగ్రెస్ భేటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు అధిక సంఖ్యలో పాల్గొనడంతో మిగతా కౌన్సిలర్లు కూడా డీలా పడినట్లు ప్రచారం సాగుతోంది.

ఇదీ లెక్క: పాలమూరు పురపాలికలో 49 స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో 30 స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకోగా, బీజేపీ ఐదు, కాంగ్రెస్ ఐదు, ఎంఐఎం మూడు స్థానాల్లో విజయం సాధించారు. ఆరు స్థానాల్లో ఇండిపెండెంట్లు గెలిచారు. ఆ తరువాత బీజేపీ నుంచి ఇద్దరు, కాంగ్రెస్ నుంచి నలుగురు, ఇండిపెండెంట్లు ఐదు మంది బీఆర్ఎస్‌లో చేరగా, ఒకరు ఎంఐఎంలో చేరారు. దీంతో బీఆర్ఎస్ బలం 41 స్థానాలకు పెరిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నుంచి ఐదు మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్ల సంఖ్య 36కు తగ్గగా, కాంగ్రెస్ బలం ఆరుకు చేరింది.

నేడే 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీలు

గద్వాల టౌన్, జనవరి 5 : 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన" జిల్లా స్థాయి పోటీలు ఈ నెల ఆరున శనివారం నిర్వహించనున్నారు. సోమనాద్రి, పోతురాజు శంకరమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎర్రవల్లి చౌరస్తాలోని పదవ బెటాలియన్ పాఠశాల మైదానంలో నిర్వహించనున్నారు. పోటీలకు మహిళలు మాత్రమే హాజరు కావాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. రంగులు వారే తెచ్చుకోవాలి. ముగ్గు వేసేందుకు గరిష్ఠ సమయం రెండు గంటలు మాత్రమే ఉంటుంది. ఇతర వివరాల కోసం 8297424622 నెంబర్‌కు ఫోన్ చేయాలి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ బీఎం సంతోష్, ఎస్పీ రితిరాజ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ హాజరు కానున్నారు.


వాగ్వాదానికి దిగిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ X బీఆర్ఎస్

- వనపర్తి ఎమ్మెల్యే సమక్షంలో వాగ్వాదం

వనపర్తి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఖిల్లాఘణపురం మండలంలో శుక్రవారం నిర్వహించిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభాలు, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు రసాభసాగా మారాయి. కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకుల పరస్పర విమర్శలు.. నిందారోపణలతో తోపులాటకు దారితీసింది. పోలీసులు రంగప్రవేశం చేసి, వివాదం సద్దుమణిగించారు. ఖిల్లాఘణపురం మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పర్యటించారు. మొదట అల్లమాయిపల్లిలో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. స్థానిక బీఆర్ఎస్ ఎంపీపీ కృష్ణనాయక్.. ఇదివరకే శంకుస్థాపన చేసిన సబ్‌స్టేషన్‌కు మళ్లీ ఎలా చేస్తారని అడ్డుతగిలారు. గతంలో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు స్థలం గుర్తించకుండానే శంకుస్థాపన చేశారని, ఇప్పుడు స్థలం గుర్తించి భూమిపూజ చేస్తున్నామని సింగిల్ విండో డైరెక్టర్ సాయిచరణ్ రెడ్డి తెలిపారు. దీంతో వాగ్వాదం చోటుచేసుకోగా.. విద్యుత్ శాఖ అధికారులు కలగజేసుకున్నారు. సబ్‌స్టేషన్ పూర్తయిన తర్వాత పాత శిలాఫలకాన్ని కూడా ఇక్కడకు తెచ్చి పెడతామని చెప్పడంతో వివాదం సమణిగింది. ఆ తర్వాత రోడ్డుమీద తండా గ్రామంలో పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడే ప్రజాపాలన కార్యక్రమాన్ని కూడా అధికారులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ముందుగా మాట్లాడిన ఎంపీపీ కృష్ణనాయక్.. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హయాంలో మండలానికి సాగునీరు వచ్చిందని, తండాలు పంచాయితీలు కావడంతో గ్రామస్వరాజ్యం వచ్చిందని చెప్పారు. దీంతో ప్రస్తుత కార్యక్రమంపై మాట్లాడకుండా తమ గొప్పలు మాట్లాడుతున్నారని, గత ప్రభుత్వ పాలన వల్లే బీఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్‌రెడ్డి 25 వేల ఓట్లతో ఓడిపోయింది మరిచిపోయారని కాంగ్రెస్ కార్యకర్తలు ఎద్దేవా చేశారు. దాంతో ఇరుపార్టీల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుండంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి కూడా తనదైన శైలిలో ఎంపీపీకి కౌంటర్ ఇచ్చారు. ఎంపీపీ మాట్లాడినప్పుడు తాను మాట్లాడలేదని, తాను మాట్లాడేటప్పుడు గొడవ చేయవద్దని ఎమ్మెల్యే సూచించారు. అయినా ఇరుపార్టీల కార్యకర్తలు అప్పటికే ఆగ్రహం వ్యక్తం చేసుకుంటూ తోపులాటకు దిగారు. ఇదే సమయంలో జడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి కూడా తనను సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆహ్వానించకుండా ప్రొటోకాల్ పాటించలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ, జడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్‌లను పోలీసులు బయటకు తీసుకెళ్తుండగా.. జడ్పీచైర్మన్ అడ్డుపడి, వారిని ఎందుకు బయటకు పంపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. ఆ తర్వాత కార్యక్రమం యథావిధిగా సాగింది. తర్వాత ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్, ఎంపీపీలు సమావేశమయ్యారు. ఏం మాట్లాడుకున్నారో తెలియకున్నప్పటికీ కార్యక్రమం వివాదాల మధ్యలో ముగిసింది. వాస్తవానికి ఎమ్మెల్యే కార్యక్రమంలో గొడవ చేయాలని బీఆర్ఎస్ నాయకులు ముందు నుంచి ప్రణాళిక చేసుకున్నట్లు తెలిసింది. ఎన్నికల సమయంలో, గెలిచిన తర్వాత ఎమ్మెల్యే మేఘారెడ్డి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తుండటంతో అడ్డుకోవాలన్న నిర్ణయం మేరకే ఈ రభస చేసినట్లు సమాచారం.

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
A Government of India Undertaking
Together We Can
కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN

నియమ నిబంధనలు
- మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ముగ్గు రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి.
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు మాత్రమే..

నారాయణపేట
స్థలం: శక్తి పీఠం, శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం.
తేదీ: జనవరి 7, ఆదివారం
సమయం: ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు
సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు: 99854 10923, 70138 56119
స్పాన్సర్: శక్తి పీఠం, శ్రీ సంత్‌మఠ మూల మహా సంస్థానం & శక్తి పీఠం ట్రస్ట్, సుభాష్ రోడ్, నారాయణపేట, ఫోన్ నెంబర్: 9492438383

మహబూబ్‌నగర్
స్థలం: మోడ్రన్ హైస్కూల్ (తెలంగాణ చైరస్తా)
తేదీ: జనవరి 7, ఆదివారం
సమయం: ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.
సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు: 9550227116, 9392513678
స్పాన్సర్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) తక్షశిల హైస్కూల్,మ.నగర్

వనపర్తి
స్థలం: వెంగల్‌రావు పార్క్,వనపర్తి
తేదీ: జనవరి 7, ఆదివారం
సమయం: ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు
సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు: 9951880220
స్పాన్సర్: శ్రీ గురు రాఘవేంద్ర ట్రేడర్స్ ప్రొప్రైటర్ : మోహన్, సెల్: 6300367492

జోగులాంబ గద్వాల
స్థలం: 10వ బెటాలియన్ స్కూల్ మైదానం, ఎర్రవల్లి చౌరస్తా,
తేదీ: జనవరి 6, శనివారం
సమయం: ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు
సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు: 8297424622
స్పాన్సర్: పోతురాజు సోమనాద్రి, పోతురాజు శంకరమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్

నాగర్‌కర్నూలు
స్థలం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) మైదానం, నాగర్‌కర్నూల్
తేదీ: జనవరి 6, శనివారం
సమయం: ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు
సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు: 9985410918,9441740899, 9959423880
స్పాన్సర్: చిన్నరెడ్డి శ్రీనివాసరెడ్డి, తెల్కపల్లి ఈగల సునీంద్ర, గీతాంజలి కళాశాల డైరెక్టర్, నాగర్‌కర్నూల్ దాస్లే ఇందుమతి, వికాసతరంగిణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు

మొదటి బహుమతి రూ.6000/-
రెండో బహుమతి రూ.4000/-
మూడో బహుమతి రూ.3000/-


కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
సంతోషాల వసంతం, మీ ముంగిట
8.40%
8.70%
ప్రాసెసింగ్ మరియు డాక్యుమెంటేషన్ ఛార్జీలు మాఫీ
www.canarabank.com 1800 1030

Powered By
AIMS INSTITUTES Peenya, Bangalore
PROGRAMMES OFFERED
MBA, MBA In France, PGDM, BBA, BBA (Aviation)
BCOM, MCOM, MFA (Financial Analysis), DIPLOMA Swiss Professional Diplomas in Hospitality (Culinary / Food & Beverage / Rooms service)
BCA, MCA, BHM
MSW, PUC (PCMB/PCMC/CEBA)
AIMS Institutes: 1st Cross, 1st Stage, Peenya, Bangalore
AIMS Admissions Centre +91 81500 01994
www.theaims.ac.in/apply admission@theaims.ac.in

Real Partner
SWARGASEEMA SUKETANA
DTCP APPROVED LAYOUT
TS RERA P014000006315
KONDURG @SHADNAGAR (HYDERABAD)
DTCP & RERA APPROVED PLOTS
Ph: 9849012500
CALL US FOR FREE SITE VISIT

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)

శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల





దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING ON 9TH



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అంజలి 70 - సికింద్రాబాద్	కుమార్ ఎ/సి - కాచిగూడ	విమల్ 70 - బాలానగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్- అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్2 నోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ		జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకట్రామ - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	ప్రభాత్ ఎ/సి - నిజామాబాద్	దేవి 70ఎ/సి - జడ్చర్ల	[illegible] - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	[illegible] - ఆర్మూర్	PVN 70 - నల్గొండ	[illegible] - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	[illegible] - గోదావరిఖని	కిన్నెర 70 - కోరుట్ల	శ్రీనివాస - హుజూర్‌నగర్	[illegible] - సూర్యాపేట
ఆనంద్ - భూపాలపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - [illegible]	దేవి 70 - [illegible]	జహంగీర్ 70 - కోదాడ
శాంతి 70 - [illegible]	సినీమ్యాక్స్ - [illegible]	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస - నర్సాపూర్	పార్థసారథి - కల్వకుర్తి
అశ్విని 70 ఎ/సి - తొర్రూర్	సంగీత ఎ/సి - పెద్దపల్లి	[illegible] - మహబూబ్‌నగర్	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటరమణ 70 -
పరమేశ్వరి - కొత్తగూడెం	శారద ఎ/సి - పరిగి	శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్	కమల 70ఎంఎం - భైంసా	సిర్పూర్‌కాగజ్‌నగర్
శాంతి 70 - పాల్వంచ	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	వెంకటేశ్వర 70 - గద్వాల్	విష్ణురామ - కోదాడ	మరియు
లక్ష్మి - మహబూబాబాద్	దీపా - నిజామాబాద్	శ్రీమాధవి ఎ/సి - వికా[illegible]	వెంకటేశ్వర - కోదాడ	మీ అభిమాన థియేటర్లలో

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం

తగ్గించిన టికెట్ రేట్లతో **డెవిల్** చూసి ఆనందించండి

సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.10,4.30,7.10,10.40	ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30	మంత్రామాల్- అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45	గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10	సుధా - శాలిబండ 3.55,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15	ఐకాన్ - హైటెక్‌సిటీ 12.25,7.00,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.30,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.15,7.40,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.00,4.00,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.35,10.35	ఆట్రియమ్ - గచ్చిబౌలి 1.05,7.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20,7.50,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30	ఎస్2 నోమ - మల్లాపూర్ 11.50,7.00,10.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30	ఎం.పి మాల్ - కాచిగూడ 12.30,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25,3.30,6.35,9.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.35,3.40,6.45,9.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.10,7.45,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 12.50,7.35,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.45,10.45
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.30,9.30
కస్తూరి 70ఎంఎం - [illegible] 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	కృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - [illegible] 11.30,2.30,6.30,9.30	శ్రీసాయిపూజ 70 - మూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	అలంకార్ (ప్రతాప్) - [illegible] 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఆర్టీసీ బస్సులో మంత్రి జూపల్లి ప్రయాణం

కొల్లాపూర్, జనవరి 5 : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ ఆర్టీసీ బస్సు డిపోకు కొత్తగా మంజూరైన ఎక్స్‌ప్రెస్ బస్సును శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అదనపు బస్సులు ఏర్పాటు చేశామని, త్వరలోనే అన్ని గ్రామాలకు రవాణా సదుపాయాన్ని మెరుగుపరుస్తామని ప్రకటించారు. అనంతరం మునిసిపల్ కౌన్సిలర్లు, మహిళా ప్రయాణికులతో కలిసి సింగోటం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు మంత్రి జూపల్లి ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించారు. ఆర్టీసీ బస్సులో మంత్రి ప్రయాణించడంపై తోటి ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.


ఆర్టీసీ బస్సులో సింగోటం గ్రామానికి ప్రయాణిస్తున్న మంత్రి జూపల్లి

బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన రైల్వే పోలీసులు

» గద్వాలలో చదవడం ఇష్టం లేకనే వెళ్లిన విద్యార్థి

గద్వాల క్రైం, జనవరి 5 : ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లకుండా ఇతర ప్రాంతంలో ఉన్న ఓ విద్యార్థిని రైల్వే పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించి రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి గురువారం ఇంటి నుంచి పాఠశాలకు వెళ్తున్నానని బయలుదేరాడు. అయితే పాఠశాలకు వెళ్లకుండా రైల్వేస్టేషన్‌కు వెళ్లి అక్కడి నుంచి రాయిచూర్‌కు వెళ్లే రైలు ఎక్కి, తర్వాత తన తల్లికి ఫోన్ చేసి తాను హైదరాబాద్ వెళుతున్నానని, ప్రస్తుతం తాను ప్రయాణించే రైలు జడ్చర్లలో ఉందని చెప్పాడు. దీంతో ఆందోళన చెందిన వారు తర్వాత వచ్చే స్టేషన్ షాద్‌నగర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రైల్వే పోలీసులు కర్నూల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే రైలును తనిఖీ చేయగా ఆ అబ్బాయి కనిపించలేదు. గద్వాల పట్టణ పోలీసుల సహకారంతో విద్యార్థి మొబైల్ ఫోన్ లోకేషన్ ట్రాక్ చేయగా అతడు రాయిచూర్‌లో ఉన్నట్లు గుర్తించి రాయిచూర్ ఆర్‌పీఎఫ్ సిబ్బంది సహకారంతో అక్కడ్నుంచి గద్వాలకు తీసుకువచ్చారు. అయితే, విద్యార్థికి కౌన్సెలింగ్ ఇచ్చి తిరిగి తల్లిదండ్రులకు అప్పగించామని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. అయితే ఆ విద్యార్థి గతంలో హైదరాబాద్‌లో చదువుతుండగా ఇటీవలే గద్వాలలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చేర్పించారు. విద్యార్థి గద్వాలలో చదవడం ఇష్టం లేకనే ఇలా వెళ్లినట్లు ఆయన తెలిపారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

రేవల్లి, జనవరి 5 : చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటనలో అతని మృతదేహం లభ్యమైన ఘటన వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డె నరసింహ(48) తల్లిదండ్రులు బంధువుల వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు బుధవారం వేరే గ్రామానికి వెళ్లారు. ఇంట్లో ఉన్న నరసింహ గురువారం గ్రామంలోని రామసముద్రం చెరువులో చేపల వేటకు వెళ్లాడు. వివాహానికి నరసింహ రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు గురువారం సాయంత్రం గ్రామానికి చేరుకున్నారు. కొత్తగా వల కొనుగోలు చేసిన నరసింహ చేపల వేటకు వెళ్లి ఉంటాడని భావించి గ్రామంలోని చెరువులో వెతికారు. చెరువు గట్టుపై నరసింహ దుస్తులు, చెప్పులు, ఫోన్‌ను తల్లిదండ్రులు గుర్తించారు. అయితే అప్పటికే చీకటి కావడంతో చెరువులో వెతకడానికి వీలు కాలేదు. శుక్రవారం ఉదయం రెస్క్యూ టీం సహాయంతో చెరువులో వెతికి నరసింహ మృతదేహాన్ని బయటికి తీసుకువచ్చారు. అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. నరసింహ తండ్రి కాంతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. నరసింహకు ఇదివరకే పెళ్లి కాగా, కొన్నిరోజులకే భార్య వదిలి వెళ్లిపోవడంతో ఇతను తల్లిదండ్రుల దగ్గరే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.

బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

» భక్తులకు అన్ని వసతులు కల్పించాలి
» లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల నిర్వహణపై సమీక్షలో మంత్రి జూపల్లి

కొల్లాపూర్, జనవరి 5 : ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన సింగోటం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని, ఉత్సవాలకు హాజరయ్యే తెలుగు రాష్ట్రాల భక్తులకు అన్ని వసతులు కల్పించాలని జిల్లా అధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షలో రెవెన్యూ, వైద్యం, పోలీస్, విద్యుత్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. తాగునీరు, వైద్యం, మరుగుదొడ్ల వసతులు కల్పించాలన్నారు. ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొనకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. లైటింగ్ ఏర్పాటు చేయాలని, పార్కింగ్, రవాణా సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. నెల రోజుల పాటు జరిగే ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 18న ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన తేరుకు హాజరయ్యే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో పి.నాగరాజు, జడ్పీటీసీ సభ్యురాలు జూపల్లి భాగ్యమ్మ, గ్రామ సర్పంచ్ మండ్ల లాలీ, ఎండోమెంట్, రెవెన్యూ, వైద్యం, పోలీస్, ఎక్సైజ్ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వికటించిన వైద్యంపై విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం), జనవరి 5 : 'వికటించిన ఆర్‌ఎంపీ వైద్యం' శీర్షికన ఈనెల మూడో తేదీన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వార్తా కథనానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ స్పందించారు. ఈ ఘటనపై విచారణ చేసి తనకు నివేదిక ఇవ్వాలని మహ్మదాబాద్ పీహెచ్‌సీ మెడికల్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.రహమత్, డా.కిశోర్‌ల ఆధ్వర్యంలో మహ్మదాబాద్ మండల పరిధిలోని మంగంపేటతండాకు వెళ్లారు. బాధితుడు జాన్యనాయక్‌తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆర్‌ఎంపీ నారాయణరెడ్డిని కూడా కలిసి తాను చికిత్స అందించిన వివరాలు, ఇచ్చిన ఇంజక్షన్ల గురించి వివరాలు సేకరించారు. దీనిపై మెడికల్ ఆఫీసర్‌ను వివరణ కోరగా జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేశామని, నివేదికను డీఎంఅండ్‌హెచ్‌వోకు సమర్పిస్తామని, తదుపరి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ విచారణలో సూపర్‌వైజర్లు, రామ్‌నాథ్, రఘులు ఉన్నారు.


బాధితుడితో వివరాలు సేకరిస్తున్న మహ్మదాబాద్ మెడికల్ అధికారులు

కారులో వచ్చి క్లాస్‌గా దోచేశాడు

» నాలుగు షాపుల్లో ఆరు లక్షల చోరీ

పెబ్బేరు, జనవరి 5 : సినిమా ఫక్కీలో క్లాస్‌గా కారులో వచ్చి షాపు షట్టర్లను పగలగొట్టి గుర్తు తెలియని దొంగ నగదు, బంగారు దోచుకెళ్లిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటీ కేంద్రంలో గురువారం అర్ధరాత్రి తరువాత చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెబ్బేరు మునిసిపల్ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న వ్యవసాయ మార్కెట్‌యార్డు షాపుల్లో గురువారం అర్ధరాత్రి దాటాక గుర్తు తెలియని దొంగ నాలుగు షాపుల షెట్టర్ల తాళాలు పగలగొట్టి దాదాపు ఆరు లక్షల రూపాయలు దోచుకెళ్లాడు. న్యూ వెంకటేశ్వర కిరాణం షాపులో రెండున్నర లక్షల నగదు, తులం బంగారం, అలాగే, శ్రీరామ ట్రేడర్స్ షాపులో రెండు లక్షల నగదు, శ్రీసాయి కిరాణం షాపులో రూ.30వేల నగదును దోచుకెళ్లాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం ఉదయం క్లూస్ టీం రప్పించి వివరాలు సేకరించారు. శుక్రవారం ఎస్పీ రక్షిత కె.మూర్తి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, ఎస్సై జగదీశ్వర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగను గుర్తించి పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. కాగా, దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఒక్కడే నెంబర్ ప్లేట్ లేని కారులో వచ్చి కారును షాపుల వద్ద నిలిపి ఒకదాని తరువాత ఒక షాపులో దొంగతనం చేసినట్లు బస్టాండ్ సమీపంలో ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు తెలిసింది. చోరీకి పాల్పడిన వ్యక్తి పకడ్బందీగా ముఖానికి మాస్క్, చేతులకు గ్లౌజ్, కాళ్లకు షూ ధరించి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తుంది. రిలాక్స్‌గా ఒక్కో షాపులో చోరీకి పాల్పడి కారులో పది నిమిషాలు రిలాక్స్ తీసుకొని మళ్లీ మరో షాపులో దొంగతనం చేశాడు. ఇలా నాలుగు షాపుల్లో చోరీకి పాల్పడినట్లు సీసీ కెమెరా ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది. పలు షాపుల్లో ఒకేరోజు దొంగతనం జరగడంతో దుకాణ యజమానులు భయాందోళనకు గురవుతున్నారు. తాళం వేసినా రక్షణ లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు.



చోరీకి గురైన షాపులు

రామరాజ్యం రాబోతుంది

» బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్(క్లాక్‌టవర్), జనవరి 5 : భారతదేశంలో రానున్న ముందు కాలంనుంచి వచ్చే భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రులు ఎవరైతే రానున్నారో వారంతా రామరాజ్యం స్థాపించనున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను మన ఇంట్లో పెట్టుకొని ఈనెల 22న 12:20 గంటలకు అయోధ్యలో జరిగే అభిజిత్ లగ్నంలో (రాముని విగ్రహానికి) ప్రాణప్రతిష్ఠ జరిగే సమయంలో అందరు కూడా పాల్గొనాలని కోరారు. తనకు అయోధ్య నుంచి ఆహ్వానం అందిందని తెలిపారు. 60 ఏళ్లలో చేయలేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో మరోసారి ప్రజలను మోసం చేసిందని చెప్పుకొచ్చారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాకుల బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, పి.సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి పాండురంగారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయశ్రీ, జిల్లా కార్యవర్గ సభ్యుడు బుచ్చిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, వేణు, కె.సతీష్ కుమార్, నాగరాజు తదితరులున్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జితేందర్‌రెడ్డి

పాలమూరులో ఒకరికి కరోనా

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం), జనవరి 5 : పాలమూరులో శుక్రవారం ఒకరికి కరోనా పాజిటివ్ వచ్చింది. మొత్తం 107 మందికి పరీక్షలు చేయగా ఒకరికి పాజిటివ్ అని తేలింది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ గ్రామానికి చెందిన ఓ మహిళకు అపెంటిసైటిస్ ఆపరేషన్ కోసం జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్‌లో ఆసుపత్రిలో చేరింది. సర్జరీకి ముందు అన్ని పరీక్షలు చేసిన తర్వాత కరోనా పరీక్ష కోసం జనరల్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ ఆర్‌టీపీసీఆర్ పరీక్ష చేయగా కరోనా అని నిర్ధారించారు. దీంతో వారికి మందులు ఇచ్చి ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు.

జాతీయ స్కూల్ గేమ్స్‌కు పెద్దఆదిరాల విద్యార్థి ఎంపిక

జడ్చర్ల, జనవరి 5 : నేషనల్ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రంలోని బికనీర్ జిల్లాలో ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ అండర్-17 పోటీలకు జడ్చర్ల మండలం పెద్దఆదిరాల జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన రాంచరణ్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు రఘు, ఆనందం, అనురాధ, నరసింహులు, మధు, నార్యానాయక్, లక్ష్మీ శ్యాంసుందర్, వెంకటయ్య, సంధ్య, కృష్ణనాయక్, శ్రీదేవి, తాహెర్‌లు అభినందించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

» ఒకరికి గాయాలు

మిడ్జిల్, జనవరి 5 : మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని బోయిన్‌పల్లి గ్రామ స్టేజీ వద్ద గురువారం అర్ధరాత్రి ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బోయిన్‌పల్లి గ్రామానికి చెందిన ఒకరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి వైపు మళ్లి ఆగి ఉన్న లారీని మిడ్జిల్ నుంచి బోయిన్‌పల్లి గ్రామానికి కారులో వెళుతున్న షరీఫ్ వెనుక నుంచి లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దెబ్బతింది. కారులో ఉన్న షరీఫ్‌కు తీవ్ర గాయాలు కావడంతో 108లో ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. షరీఫ్ బావ ఇక్బాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శివనాగేశ్వరనాయుడు తెలిపారు.

బైకు నుంచి మంటలు

» ఆర్పేసిన ప్రజలు, తప్పిన ప్రమాదం

తెలకపల్లి, జనవరి 5 : మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం ఓ యువకుడి బైకు నుంచి మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు వెంటనే నీళ్లు పోసి మంటలను ఆర్పారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. నరేష్ అనే యువకుడు బైక్‌పై వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది.

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

వంగూరు, జనవరి 5 : నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాములు ఇంట్లో శుక్రవారం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకుంది. దీంతో ఇంట్లోని గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. ఫ్రిజ్, తిండిగింజలు, దుస్తులు, దుప్పట్లు పూర్తిగా కాలిపోయాయని, వీటి విలువ రూ.60 వేల వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

యువతి అదృశ్యం

మహమ్మదాబాద్, జనవరి 5 : మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైంది. యువతి మహబూబ్‌నగర్ పట్టణంలోని ఓ ప్రభుత్వ కళాశాలలో చదువుతోంది. గురువారం కళాశాలకు వెళ్తున్నానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదని యువతి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ శుక్రవారం తెలిపారు.

వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారి పంచలోహ విగ్రహం చోరీ

కల్వకుర్తి, జనవరి 5 : నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణం సుభాష్‌నగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో దొంగలు పడ్డారు. దేవాలయంలో సుమారు రూ.50 వేల విలువ గల అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని, వెండి వస్తువులను గురువారం అర్ధరాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం నిర్వాహకులు దేవాలయానికి వచ్చి చూడగా అమ్మవారి విగ్రహం, వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారు. సమాచారం పోలీసులకు అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది సీసీ ఫుటేజీల ద్వారా వివరాలు సేకరించారు. ఆలయ కమిటీ సభ్యులు కల్వ హరికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

విద్యారంగ సమస్యలపై దృష్టి సారించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5 : తెలంగాణలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల్లో ఏఐఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. నూతన ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించాలన్నారు. ఏఐఎస్‌ఎఫ్ నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో శేఖర్, రాజేష్, రమేష్ తదితరులున్నారు.

గ్రామాలకు వెళ్లేదెలా..?

» భారత్‌మాల అధికారులను నిలదీసిన గ్రామస్థులు


అయిజ, జనవరి 5 : గ్రామాలకు, పంట పొలాలకు వెళ్లే రహదారులకు అడ్డంగా రోడ్డు వేస్తే మా ప్రయాణం ఎలా సాగుతుందని తుపతురాల, పర్దిపూర్, జడిదొడ్డి, గుడిదొడ్డి గ్రామాల ప్రజలు భారత్‌మాల రహదారి అధికారులను ప్రశ్నించారు. ప్రస్తుతం భారత్‌మాల రహదారి పనులు జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తూముకుంట, పర్దిపూర్ గ్రామాలకు వెళ్లే పాత రహదారికి అడ్డంగా భారత్‌మాల రహదారి కొనసాగుతోంది. పర్దిపూర్ రహదారికి అడ్డంగా రోడ్డు వేయటంతో రాకపోకలు నిలిచిపోయాయి. శుక్రవారం ఉదయం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తూముకుంట ఈరన్నగౌడుతో కలిసి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు భారత్‌మాల అధికారులను నిలదీశారు. అవతలి వైపు ఎలా వెళ్లాలంటూ ప్రశ్నించారు. ఇక్కడ అండర్‌గ్రౌండు రోడ్డు వేయాలని, ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాన్నారు. రోడ్డు పక్కన సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రైతులకు భారత్‌మాల అధికారులు సూచించారు. అనుమతుల మేరకు పనిచేస్తామని తెలిపారు. ఇబ్బందులు ఉంటే సంబంధిత ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లాలని.. వారి అనుమతుల మేరకు నిర్ణయాలు మార్చుకుంటామని సూచించారు.


తూముకుంట-తుపతురాల రోడ్డును చూపిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు


భారత్‌మాల అధికారులతో మాట్లాడుతున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి











విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయాలి

▸▸ ఇంటర్మీడియట్ జిల్లా అధికారి హృదయరాజు



అధ్యాపకులతో మాట్లాడుతున్న హృదయరాజు

మల్దకల్, జనవరి 5 : ఇంటర్మీడియట్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని జిల్లా నోడల్ అధికారి హృదయరాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు స్టడీ అవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉత్తీర్ణతా శాతం పెంచాలని, అప్పుడే కళాశాలలో అడ్మిషన్లు పెరుగుతాయని చెప్పారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్‌లింగం, ఏవో హరిలాల్, అధ్యాపకులు నర్సింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, దేవసేనారెడ్డి, శ్రీనాథ్, తిమోతి, జయరాం, రవి ప్రకాష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

▸▸ గద్వాల మునిసిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్



వ్యాపారులతో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్

గద్వాల టౌన్, జనవరి 5 : కూరగాయల మార్కెట్ సముదాయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని మునిసిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ వ్యాపారులకు హామీ ఇచ్చారు. దుకాణాలు పొందిన వారందరూ క్రమం తప్పకుండా అద్దె చెల్లించి, ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ సముదాయంలోని 106 దుకాణాల యజమానులతో శుక్రవారం కమిషనర్ కె.నర్సింహ, ఆర్‌వో రాములుతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యాపారులు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను చైర్మన్ దృష్టికి తెచ్చారు. సగం దుకాణాల షెట్టర్లు ఇప్పటికీ మూసి ఉండటంతో వాటి ముందు పెద్దఎత్తున చెత్త పేరుకు పోయిందని, పశువులు, పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారాయని తెలిపారు. దీనిపై స్పందించిన చైర్మన్, మార్కెట్ పరిసరాలను శుభ్రం చేయిస్తామని చెప్పారు. అందరూ అద్దె చెల్లించి మునిసిపాలిటీకి సహకరించాలని కోరారు. వ్యాపారాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

పక్షుల సంరక్షణ సామాజిక బాధ్యత

▸▸ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ బాషా



అరుదైన పక్షుల నమూనాలను ప్రదర్శిస్తున్న అధ్యాపకులు

గద్వాల టౌన్, జనవరి 5 : జీవ వైవిధ్యంలో కీలక భూమిక పోషిస్తున్న పక్షుల సంరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా అభిప్రాయపడ్డారు. గద్వాల పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ పక్షుల దినోత్సవాన్ని జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పక్షులు అంతరించి పోకుండా అడవుల పెంపకాన్ని మరింత ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా జువాలజీ మరియు లైఫ్ సైన్స్ విభాగాల అధిపతులు వివిధ రకాల పక్షి జాతుల నమూనాలను ప్రదర్శించారు. వాటి వివరాలు, ప్రత్యేకతలు, శాస్త్రీయ నామాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీపతినాయుడు, అధ్యాపకులు డాక్టర్ లవీన మంజులత, కృష్ణమూర్తి, హరిబాబు, మనోజ్‌కుమార్, కరుణాకర్, నాగేందర్, వెంకటేశ్వరమ్మ, హరినాథ్, ఎల్లస్వామి ఉన్నారు.

అధ్యాపకుడికి అభినందన

ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా పీహెచ్‌డీ పట్టా అందుకున్న కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రాంపాటి నాగేందర్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. వృక్ష శాస్త్రానికి సంబంధించిన ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసిన నాగేందర్‌కు ఇటీవలే డాక్టర్ పట్టా లభించింది.

రాములవారి అక్షింతల పంపిణీ



ప్రజలకు అక్షింతలను పంపిణీ చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

గద్వాల అర్బన్/ వడ్డేపల్లి, జనవరి 5 : పట్టణంలోని పిల్లిగుండ్ల కాలనీలో రాముల వారి అక్షింతలను రిటైర్డ్ ఎంఈవో మురళీకృష్ణ ఆధ్వర్యంలో వీహెచ్‌పీ నాయకులు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ నెల 22న ప్రతీ ఇంటిపై శ్రీరాముడి ధ్వజాన్ని ఎగురవేసి, ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని ప్రజలను కోరారు. రాముల వారి అక్షింతలను శుక్రవారం వడ్డేపల్లి మునిసిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు.

దేశాభివృద్ధే మోదీ లక్ష్యం

▸▸ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి

మానవపాడు, జనవరి 5 : దేశాభివృద్ధే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తుందని, గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధుల కంటే రాష్ట్ర నిధులు తక్కువేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం, చెన్నిపాడు, మానవపాడులలో పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట కార్యవర్గ సభ్యుడు అయ్యప్పరెడ్డి, నాయకులు అప్సర్‌పాషా, రామ కృష్ణారెడ్డి, మురళి, విజయ్, కట్టిక వెంకటేశ్వర్లు, మద్దిలేటి, రాముడు, గోల్లవెంకటేష్ ఉన్నారు.

మద్యం తాగి వాహనం నడపొద్దు

గద్వాల క్రైం, జనవరి 5 : మద్యం తాగి వాహనం నడిపితే కేసులు తప్పవని ట్రాఫిక్ ఎస్‌ఐ విజయభాస్కర్ అన్నారు. ఇటీవల మద్యం తాగి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 28 మందికి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్‌స్టిట్యూట్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని, ప్రమాదాల నివారణలో పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

‘ప్రజాపాలన’ను సద్వినియోగం చేసుకోవాలి

▸▸ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

▸▸ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ





తక్కశిలలో మహిళ నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు, బల్గెరలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు శ్యామల

ఉండవల్లి/జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రజలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ సజావుగా సాగుతున్నది. ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు, తక్కశిల, మానవపాడు మండ లంలోని మద్దూరు, పెద్ద పోతుల పాడు, చెన్ని పోతులపాడు గ్రామాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సర్పంచులతో కలసి ప్రారంభించారు. పుల్లూరులో 1,056, తక్కశిలలో 1,135 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. మద్దూరులో 715, చెన్నిపోతులపాడులో 463, పెద్దపోతుల పాడులో 554 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో సర్పంచులు నారాయణమ్మ, మద్దమ్మ, పీఏసీఎస్ చైర్మన్ గజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, మత్స్య శాఖ జిల్లా అధికారి గోపాల్, ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, తహసీల్దార్ వెంకట్రావ్, పరమేశ్వర్ రెడ్డి, రఘురెడ్డి, వెంకటరెడ్డి, చాంద్‌బాషా, మానవపాడు మండల ప్రత్యేక అధికారి నాగేంద్రం, ఎంపీడీవో రమణరావు, ఏవో సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

గట్టు : మండల పరిధిలోని లింగాపురం, బల్గెర, తప్పెట్లమొర్సు గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. బల్గెరలో జడ్పీటీసీ సభ్యురాలు బాసు శ్యామల, ఎస్‌డీసీ సుబ్రహ్మణ్యం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. తప్పెట్లమొర్సులో ఎంపీపీ విజయ్, తహసీల్దార్ ధనుంజయ పాల్గొన్నారు. లింగాపురంలో వైస్ ఎంపీపీ సుమతి పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, ఎంపీవో మహేశ్, సర్పంచులు హన్మంతునాయుడు, కృష్ణయ్యగౌడ్, సూర్యగౌడు పాల్గొన్నారు.

‘అభయహస్తంతో అన్ని వర్గాల అభివృద్ధి

ధరూరు : అభయ హస్తం పథకంతో అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ నజుమున్నీసా బేగం అన్నారు. ధరూరు మండల పరిధిలోని మాల్దొడ్డి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండ్ల లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాతూన్, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఇటిక్యాల : మండలంలోని ఇటిక్యాల, షాబాద్ గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీవో భాస్కర్‌లు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి విజయ్ కుమార్ రెడ్డి షాబాద్ గ్రామంలో కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఇటిక్యాలలో 837 దరఖాస్తులు, షాబాద్‌లో 892 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ భీంసేనరావు, అజిత్ కుమార్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు

మల్దకల్ : అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీపీ రాజారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్కూరు, పాల్వాయి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచు శివరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు యశోద జీవన్‌రెడ్డి, ఉప సర్పంచు రంజిత్, తహసీల్దార్ హరికృష్ణ, డీటీ సురేశ్ బాబు, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల టౌన్ : గద్వాల మునిసిపాలిటీ పరిధిలోని 32 వార్డులో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ కె.నర్సింహ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మునిసిపాలిటీలోని 32, 33 వార్డుల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో 2,284 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు 16,369 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన చెప్పారు.



పాల్వాయిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ రాజారెడ్డి



మల్దొడ్డి గ్రామంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ నజుమున్నీసా



గద్వాల 32వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్ నర్సింహ

తప్పులు లేకుండా వివరాల నమోదు

▸▸ ‘ప్రజాపాలన’లో జిల్లా వ్యాప్తంగా 1.5 లక్షల దరఖాస్తులు ▸▸ 17వ తేదీ తర్వాత క్షేత్ర పరిశీలన : కలెక్టర్ బీ.ఎం.సంతోష్

గద్వాల న్యూటౌన్, జనవరి 5 : ప్రజల నుంచి స్వీకరించిన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్లో (డిజిటలైజేషన్) నమోదు చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశపు హాలులో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామాలు, మునిసిపాలిటీల్లో ప్రజల స్వీకరించిన దరఖాస్తుల్లో ప్రజలు ఇచ్చిన సమాచారాన్ని సక్రమంగా ఆన్‌లైన్లో నమోదు చేయాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే పథకాలు పేదవారికి అందేలా చూడాలన్నారు. దరఖాస్తు సీరియల్ నెంబర్, యూనిక్ డీని అప్లికేషన్‌లో రాసి ఎక్సెల్ షీట్‌లో పొందుపరచాలన్నారు. దరఖాస్తుదారుల ఆధార్ నెంబర్, ఇతర వివరాలను సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో 350 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉన్నారని, ఒక ఆపరేటర్ రోజుకు ఎన్ని దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయగలరో సమాచారం ఇవ్వాలన్నారు. డేటా ఎంట్రీలో తప్పులు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆపరేటర్లకు సూచించారు. జిల్లాలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇప్పటివరకు 1.5 లక్షల దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. డిజిటలైజేషన్ చేసిన దరఖాస్తులన్నింటిని ఈనెల 17వ తేదీ తర్వాత సంబంధిత శాఖల ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువు లోగా వివరాల నమోదు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, చీర్ల శ్రీనివాసులు, జడ్పీ సీఈవో కాంతమ్మ, మాస్టర్ ట్రైనర్ రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బీఎం సంతోష్

విద్యార్థులకు అభినందనలు

హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పారామంలో ఈ నెల ఆరున నిర్వహించనున్న స్టేట్ యూత్ ఫెస్టివల్‌కు ఉండవల్లి కేజీబీవీ విద్యార్థినులు ఎంపికయ్యారు. శుక్రవారం వారు కలెక్టర్ బీఎం సంతోష్‌ను కలిశారు. సాంస్కృతిక కార్యక్రమంలో చక్కని ప్రదర్శన ఇచ్చి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ వారికి సూచించారు. స్పోర్ట్స్ ఇన్ చార్జిలు, విద్యార్థినులను అభినందించారు. యూత్ ఫెస్టివల్‌లో 60 మంది విద్యార్థినులు పాల్గొననున్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఆనంద్, కేజీబీవీ ఇన్‌చార్జి అరుణతార పాల్గొన్నారు.

ఎస్‌జీటీయూ కార్యవర్గం ఎన్నిక

గద్వాల టౌన్, జనవరి 5 : సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ (ఎస్‌జీటీయూ) గట్టు మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల గౌరవ అధ్యక్షుడిగా హనుమంత నాయక్, అధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా మల్లేష్‌లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సద్దాం హుసేన్, దామోదర్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా పరశురాముడు, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు, విజయ సింహాచారి, ఆంజనేయులు, రాజు, అశోక్‌కుమార్, రంగ స్వామి, కిశోర్, వెంకట్రాములు, విశ్వతేజ, శ్రీనివాసులును ఎన్నికయ్యారు. అనంతరం యూనియన్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సోమ సుందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంతయ్య, రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎమినానాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈశ్వరీదేవి ఆరాధన

వడ్డేపల్లి, జనవరి 5 : మునిసిపాలిటీ పరిధిలోని పైపాడులో శుక్రవారం ఈశ్వరీ దేవి ఆరాధన మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం కలశ స్థాపన, పంచామృతాభిషేకం, ప్రభావత సేవ, శ్రీగణపతి వాస్తు పూజ, ప్రధాన కలశస్థాపన, శ్రీలక్ష్మీ గణపతి పూజ చేశారు. అనంతరం చండీ హోమం నిర్వహించారు.

కొనసాగుతున్న కబడ్డీ క్యాంప్

గద్వాల అర్బన్, జనవరి 5 : గజ్వేల్‌లో ఈ నెల 11వ తేదీ నుంచి 14 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు జోగుళాంబ గద్వాల జిల్లా జూనియర్స్ జట్టు సిద్ధం అవుతోంది. అందుకోసం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన క్యాంపు రెండవ రోజు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా కోచ్‌లు రజనీకాంత్, తిరుపతి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మూడున ప్రారంభమైన క్యాంపు తొమ్మిదవ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల టౌన్, జనవరి 5 : తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు గద్వాల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి.ప్రవీణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ అర్హత కలిగిన గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన యువతీ యువకులు ఈ నెల ఎనిమిది నుంచి 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజర్వేషన్, డిగ్రీలో మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు.

ఘనంగా మేరాసాబ్ ఉర్సు

అయిజ, జనవరి 5 : అయిజ మునిసిపాలిటీ పరిధిలోని తుపత్రాల గ్రామంలో శుక్రవారం మేరాసాబ్ ఉర్సు ఘనంగా ప్రారంభమయ్యింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఉర్సులో భాగంగా శనివారం జాతీయ స్థాయి కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

▸▸ ప్రతీ శనివారం పరేడ్ నిర్వహించాలి : ఎస్పీ రితిరాజ్ ▸▸ ఉండవల్లి పోలీస్‌స్టేషన్ తనిఖీ



ఉండవల్లి పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ రితిరాజ్

ఉండవల్లి, జనవరి 5 : బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ రితిరాజ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉండవల్లి పోలీస్ స్టేషన్‌ను ఆమె పరిశీలించారు. స్టేషన్‌లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్, చెక్ రిజిస్టర్లు, ఉన్నతాధికారుల విజిటింగ్ బుక్స్ ఫైనల్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సిబ్బందికి సూచించిన ఐదు అంశాలపై ఎవరి పరిధిలో వారు సక్రమంగా అమలు చేసేలా చూసుకోవాలని చెప్పారు. స్టేషన్ పరిధి రాష్ట్ర సరిహద్దు వరకు ఉండడంతో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయో తెలుసుకున్నారు. తరచూ గ్రామాల్లో పర్యటించి, నేరాలు జరగకుండా ముందస్తు సమాచారం సేకరించాలన్నారు. దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. 100కు కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అలంపూర్ సీఐ డి.రాజు, ఎస్ఐ బాలరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మౌనం వీడి ముందుకు రావాలి

గద్వాల క్రైం : మహిళలు మౌనం వీడాలని, నిర్భయంగా ముందుకు రావాలని ఎస్పీ రితిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. బరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు అందిస్తున్న సేవలను వివరించారు. లైంగిక వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. డయల్ 100 లేదా 630392357కు ఫోన్ చేయాలని సూచించారు. బాధిత మహిళలు చదువుకునేందుకు, ఆర్థికంగా ఎదిగేందుకు, స్వయం ఉపాధితో మంచి భవిష్యత్తు అందించేందుకు భరోసా కేంద్రం అండగా నిలుస్తుందన్నారు. వైద్య, న్యాయ సలహాలు, కౌన్సెలింగ్, సైకాలజిస్ట్ సేవలు అందిస్తారని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైతే వెంటనే బరోసా కేంద్రం సెల్ ఫోన్ నెంబర్ 630392325కు కాల్ చేయాలని కోరారు.

నిర్వహణ అస్తవ్యస్తం

▸▸ మందుబాబులకు అడ్డాలుగా రైతు వేదికలు ▸▸ అవరణలో మొలిచిన పిచ్చి మొక్కలు

▸▸ శిథిలావస్థకు చేరుతున్న నిర్మాణాలు ▸▸ పట్టించుకోని అధికారులు

గట్టు, జనవరి 5 : రైతులకు అన్ని విధాల సేవలందించేందుకు గత ప్రభుత్వం నిర్మించిన రైతు వేదికలు నిర్వహణా లోపంతో నిరుపయోగంగా మారుతున్నాయి. వేదికల వద్దనున్న బాత్‌రూమ్‌లు పనికి రాకుండా పోతున్నాయి. విద్యుత్ పరికరాలు చోరీకి గురవుతున్నాయి. ఆవరణలో పిచ్చి చెట్లు మొలచి వేదికలు శిథిలమవుతున్నాయి. దీంతో లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. రైతుల కోసం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు వేదికలు గత ప్రభుత్వ హయాంలో పార్టీ కార్యక్రమాలకు వేదికలుగా మారాయన్న విమర్శలున్నాయి.

గట్టు మండలంలో 11 రైతు వేదికలు

గట్టు మండలాన్ని పదకొండు క్లస్టర్లుగా విభజించి 11 రైతు వేదికలను నిర్మించారు. రెండు మూడు గ్రామాలకు కలిపి ఒక రైతు వేదికను ఏర్పాటు చేశారు. దీంతో ఇతర గ్రామాల రైతులకు అందుబాటులో లేకుండా పోయాయి. అక్కడికి వెళ్లేందుకు రైతులు ఆసక్తి చూపించడం లేదు. వ్యవసాయశాఖ పరిధిలో ఉండే ఈ రైతు వేదికలు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మందుబాబులకు అడ్డాలుగా మారాయి. గ్రామాలకు కాస్తా వెలుపల ఉండటంతో రాత్రి వేళల్లో చాలు అపరిచితులు వేదికల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని మిట్టదొడ్డి, ఇందువాసి, మాచర్ల, బోయలగూడెం రైతు వేదికల వద్ద ఎటు చూసినా మందు సీసాలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు వేదికలపై పర్యవేక్షణ పెంచాలని, రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.



మిట్టదొడ్డి స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన రైతు వేదిక



రైతు వేదిక వద్ద పడి ఉన్న మద్యం సీసాలు

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

హన్మిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి : రైతు వేదికలను రైతుల అవసరాల కోసం నిర్మించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాలకు వెళ్లినప్పుడు వాటిని వినియోగించుకుంటున్నారు. రైతు వేదికల దగ్గర ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం. మిట్టదొడ్డి స్టేజీ సమీపంలోని రైతు వేదిక దగ్గర కొందరు మద్యం తాగుతున్న విషయం మా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.